# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** **తేదీ.19.08.2025.**

## <u>నగర పోలీస్ కమిషనర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రశంసా పత్ర గ్రహీతలు</u>

**అభినందించిన పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు**

ది.**18.08.2025** తేదీన కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన విషయం విధితమే.

ఈ నేపథ్యంలో ఈ రోజు సదరు ప్రశంసా పత్ర గ్రహీతలు పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసినారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ... ముందుగా ప్రశంసా పత్ర గ్రహీతలకు అభినందనలు తెలియజేసారు. మున్ముందు కూడా ఇదే విధంగా పని చేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు, ప్రశంసా పత్ర గ్రహీతలు అయిన సౌత్ ఏ.సి.పి. శ్రీ డి.పావన్ కుమార్ గారు, ఇన్స్పెక్టర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

★ ★ ★